**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 98 | ఆదివారం, జూలై 7, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

# కమిటీలతో తేలుస్తాం

## రేవంత్, చంద్రబాబు సమావేశంలో నిర్ణయాలు

- అపరిష్కృతంగా ఉన్న విభజన అంశాలకు చర్చలతో పరిష్కార మార్గాల అన్వేషణ
- తెలంగాణ, ఏపీ సీఎంలు రేవంత్, చంద్రబాబు సమావేశంలో నిర్ణయాలు
- రెండు రాష్ట్రాల సీఎస్‌లు, చెరో ముగ్గురు అధికారులతో ఒక కమిటీ
- 2 వారాల్లో తమ స్థాయిలోని అంశాలకు పరిష్కారం చూపేలాప్రయత్నాలు
- ఈ అధికారుల స్థాయిలో పరిష్కారం కాని అంశాలపై ఇరు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ
- మంత్రుల కమిటీ నిర్ణయాలను సీఎంలు అంగీకరించేలా నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, ఇతర అపరిష్కృత అంశాలపై చర్చించి.. పరిష్కార మార్గాలను గుర్తించేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నారు. అందులో ఇరు రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున అధికారులు సభ్యులుగా ఉంటారు. రెండు వారాల్లోగా ఈ కమిటీ సమావేశమై చర్చలు జరుపుతుంది. ఈ కమిటీ స్థాయిలో పరిష్కారం కాని అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు.. రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఆ మంత్రుల కమిటీ తేల్చిన పరిష్కారాలను ఇరు రాష్ట్రాల సీఎంలు అంగీకరించాలని నిర్ణయించారు. ఇక మంత్రుల కమిటీ స్థాయిలో సైతం పరిష్కారం లభించని అంశాలపై ఇరు రాష్ట్రాల సీఎంలు నేరుగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. అపరిష్కృతంగా ఉన్న 'విభజన' అంశాలపై తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబుతోపాటు రెండు రాష్ట్రాల మంత్రులు, అధికారులు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశమయ్యారు. సాయంత్రం 6.20 నుంచి రాత్రి 8 గంటల వరకు గంటా 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇందులో తెలంగాణ తరఫున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి.. ఏపీ తరఫున మంత్రులు కందుల దుర్గేశ్, సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇరు రాష్ట్రాల మంత్రులు ప్రజాభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.

### ఒక్క సమావేశంలోనే పరిష్కారాలు లభించవు: భట్టి

సీఎంలు, మంత్రులు, అధికారుల సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్ల నుంచీ అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలతోపాటు ఇతర విషయాలపైనా చర్చించి ముందుకెళ్లాలనే ఆలోచనతో చర్చలు జరిపామన్నారు. పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని

(మిగతా 2వ పేజీలో)



# సమాజ జాగృతంలో పత్రికలదే పైచేయి

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎనలేనిది. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన కార్యనిర్వా కాగాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, తర్వాతది ఫోర్తు ఎస్టేట్ గా పిలిచే పత్రికా రంగ వ్యవస్థ. పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేము. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను బయట పెట్టడంతో పాటు ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం పయనించేలా చేసేది పత్రికలే. సహేతుకమైన విమర్శలతో పాలకులకు కన కల్పించే పత్రికల పాత్ర ఎనలేనిది.స్వతంత్రోద్యమ పోరాటము నుండి పత్రికల ప్రాధాన్యత పెరిగిపోయింది. మనదేశంలో 1780లో వార్తాపత్రిక వ్యవస్థకు పునాది పడింది. ఆనాటికి పాలన బ్రిటిష్ వారి చేతిలో ఉండి, కలకత్తా నగరం రాజధానిగా పాలన గావిస్తున్న రోజుల్లో 'హి కీస్ బెంగాల్ గెజిట్' అనే వార్తాపత్రిక తొలిసారిగా జనవరి 29, 1780లో వెలబడింది. గ్రంథాలొద్యమ కాలంలో పత్రికల పాత్ర వెలకట్టలేనిది. నవంబర్ 16, 1966 సంవత్సరంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించారు. దీనికి ప్రాధాన్యతన ఇస్తూ, ప్రతి సంవత్సరం ఈ దినమున నేషనల్ ప్రెస్ డే (జాతీయ పత్రికా దినోత్సవం) జరుపుకుంటున్నాము. ప్రపంచం నలుమూలల జరిగిన విషయాలను ఉదయము కల్లా పాఠకుని ముందించేది వార్తాపత్రికలే. కాశీనాధుని విశ్వనాథం 1908లో వెలువరించిన ఆంధ్ర పత్రిక తొలి తెలుగు పత్రిక. తెలుగు నాట వార్తాపత్రికల ప్రాధాన్యత దిన దినము అభివృద్ధి చెందుతూ పాఠకుని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఉదయం లేచింది మొదలు చేతిలో వార్తాపత్రిక మరో చేతిలో టీ కప్పు తో నిత్యం ఉదయం వేలాదిమంది పాఠకులు సమాచారాన్ని నెమరు వేసుకుంటున్నారు. స్వతంత్రోద్యమ కాలంలో 1851 లో దాదాభాయి నౌరోజీ ప్రారంభించిన ఒక రాజకీయ పత్రికతో భారతీయులు పత్రికా రంగంలో అడుగుపెట్టినట్లయింది. బ్రిటిష్ పాలకుల దురాగతాలను ఎండగట్టడంలో ఆనాటి పత్రికలు సామాజిక చైతన్యాన్ని కలిగించి, ప్రజల్ని

(మిగతా 2వ పేజీలో)



## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి: బొత్స

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు
తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు
నేడు హైదరాబాదులో
సమావేశం కానున్న చంద్రబాబు, రేవంత్

# గుజరాత్‌లోనూ మోదీని ఓడిస్తాం

ఓటమి భయంతోనే
అయోధ్యలో పోటీకి వెనకడుగు: రాహుల్





## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారు?

::: బండి సంజయ్ ప్రశ్న

పార్టీ ఫిరాయింపులను
చేపట్టవద్దని కాంగ్రెస్ తన
మేనిఫెస్టోలో పెట్టిందని విమర్శ

# కమిటీలతో తేలుస్తాం



అంశాలకు ఈ ఒక్క సమావేశంలోనే సమాధానాలు దొరుకుతాయని అనుకోలేదని చెప్పారు. సమస్యలకు పరిష్కారాలు చూపడానికి విధానపరమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా తొలుత రెండు రాష్ట్రాల సీఎంల ఆధ్వర్యంలో చర్చలు జరిపామన్నారు. ఈ క్రమంలోనే సీఎస్‌లతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీకి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

### డ్రగ్స్, సైబర్ నేరాలపై కో-ఆర్డినేషన్ కమిటీ

మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై దర్యాప్తులో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్టు భట్టి తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా యాంటీ నార్కోటిక్స్ స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టిందని.. అదనపు డీజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి ఈ అదనపు డీజీ, ఏపీ నుంచి అదే స్థాయి అధికారితో కలిపి కో%-%ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. తరచుగా కలుద్దామని సీఎంలు నిర్ణయించారు: ఏపీ మంత్రి సత్యప్రసాద్ అపరిష్కృత అంశాలపై చర్చించడానికి ఏపీ, తెలంగాణ సీఎంలు, అధికారులు సమావేశమవడం తెలుగు జాతికి హర్షనీయమని ఏపీ మంత్రి ఎ.సత్యప్రసాద్ పేర్కొన్నారు. తెలుగువారు ఎక్కడున్నా సుభిక్షంగా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై చర్చిద్దామని చంద్రబాబు లేఖ రాయగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడంతో ఈ సమావేశం ఏర్పాటైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో జరిగిన ఉద్యమం ద్వారా తెలంగాణ ఏర్పాటైన అంశంతోపాటు ఏపీ అభివృద్ధి విషయంలో ఉన్న సెంటిమెంట్లను పరిగణనలోకి తీసుకుని చర్చలు జరిగాయన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా మంచి వాతావరణంలో, సానుకూల ధోరణితో చర్చించినట్టు తెలిపారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం కోసం తరచుగా కలుసుకోవాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారని వెల్లడించారు. ఏపీ నుంచి తెలంగాణకు మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని ఆయన సంకల్పించారని సత్యప్రసాద్ వివరించారు. ఏపీలో సైతం డ్రగ్స్ నియంత్రణ కోసం ఇప్పటికే ఆరుగురు మంత్రులతో సబ్ కమిటీ వేశామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఒక్కరూ హర్షించేలా కమిటీలు చర్చించి, వివాదాల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకుంటాయని చెప్పారు.

## సమాజ జాగృతంలో పత్రికలదే పైచేయి

స్వతంత్ర ఉద్యమ వైపు ఉద్యుక్తులను చేసింది. తొలుత ఆంగ్లము భాష లో వెలబడిన పత్రికలు 10 ,12 ప్రముఖంగా ప్రచారంలో ఉండేవి. ఆంగ్ల భాషా పత్రికలతో పాటుగా ప్రాంతీయ భాషలలో పత్రిక రంగం వ్యాప్తి చెంది, అంచలించలిగా ఎదిగి తమదైన ముద్రను వేసుకున్నాయి. తెలుగు నాట విశేషంగా పాఠకులను కదిలించిన ఆంధ్ర పత్రిక, కృష్ణా పత్రిక, గోల్కొండ వంటివి బహుళ ప్రాచుర్యంలో పొందిన కాల క్రమేనా మూతపడ్డాయి. 'జమీన్ రైతు' అనే వార్తాపత్రిక ఎనిమిది దశాబ్దములకు పైగా ప్రచురితమై అటుపోట్లను తట్టుకొని తనదైన ముద్ర వేసుకున్నది. మిగిలిన దేశాలలో ఎలా ఉన్నా, మన భారతదేశంలో మాత్రం వార్తాపత్రికలు తొలి నుండి ఒక స్వతంత్ర విధానాన్ని అవలంబిస్తూ వస్తున్నాయి. తొలి రోజుల్లో వార్తాపత్రికలు ఏ రాజకీయ పార్టీలకు ప్రభావితము కాకుండా గెజిట్ లక్ష్యంగా నిర్ణయించుకున్నాయి. దీని ప్రకారముగా 'మాది ఒక రాజకీయ, వ్యాపార పత్రిక, అన్ని రాజకీయ పార్టీలకు సమాన స్థాయి స్థానాన్ని కల్పిస్తామని, ఏ రాజకీయ పార్టీ ప్రభావాలకు లోను కాము' అని పేర్కొంటూ పత్రికలపై గెజిట్ ప్రచురించేవారు. కొంతమంది పత్రికాధిపతుల స్వార్ధ చింతనతో కొన్ని పత్రికలు కొన్ని పార్టీలకు కొమ్ములు కాసేదిగా ముద్రపడ్డాయి. అటువంటి రాజకీయ ముద్ర ఆయా పత్రికల ఎదుగుదలకు గొడ్డలిపెట్టుగా మారక తప్పదు. ప్రాంతీయ భాషలో వెలుడబడుతున్న పత్రికలకు పాఠకులనుంచి మంచి ఆదరణ లభిస్తుండడంతో ప్రాంతీయ ఎడిషన్ లను, జిల్లా ఎడిషన్ లను ప్రారంభించి వార్తాపత్రికలు విప్లవాత్మకమైన మార్పులను తెచ్చుకున్నాయి. కరోనా సమయంలో పత్రికా రంగానికి తీరని నష్టం వాటిల్లినది. పాఠకుల సంఖ్య తగ్గిపోయి, ఇంటికి వేయించుకోవడం మానేశారు. జిల్లాల ఎడిషన్ తో అధిక పేజీలతో వస్తున్న వార్తాపత్రికలు చాలా నష్టాలు చెవి చూడడంతో జిల్లా పేజీలను నిలిపివేశారు. దీంతో నాలుగు ఐదు పేజీలలో పత్రికలు పరిమితమై నామమాత్రంగా మిగిలిపోతున్నాయి.పలు పత్రికలు మూత పోవడం కూడా జరిగింది. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవమాత్మకమైన మార్పులు చోటుచేసుకుని ఇంటర్నెట్ సౌకర్యము అందుబాటులోకి రావడం వల్ల ఆన్లైన్ పత్రికలకు విశేష ఆదరణ ప్రారంభమైంది. పాఠకులు తమ ఖాళీ సమయాల్లో సెల్ఫోన్లోనే వార్తలను చదువుకొని ప్రపంచంలో జరగుచు విశేషాలను క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నారు.

(డాక్టర్ కోహెడ ప్రసాదరావు సీనియర్ పాత్రికేయులు)



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారు?: బండి సంజయ్ ప్రశ్న

**పార్టీ ఫిరాయింపులను చేపట్టవద్దని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందని విమర్శ**

**కేకేతో రాజీనామా చేయించిన కాంగ్రెస్... ఎమ్మెల్యేలతో ఎందుకు చేయించడం లేదని నిలదీత**

**బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కి పెద్ద తేడా లేదని మండిపాటు**

పార్టీ ఫిరాయింపులను చేపట్టవద్దని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందని... అలాంటప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తమ పార్టీలో చేరిన కె.కేశవరావుతో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించిందని గుర్తు చేశారు. మరి బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారంపై ప్రజలు ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రూప్-1 నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కి పెద్దగా తేడా లేదని విమర్శించారు.

## గుజరాత్‌లోనూ మోదీని ఓడిస్తాం

**ఓటమి భయంతోనే అయోధ్యలో పోటీకి వెనకడుగు: రాహుల్**



అహ్మదాబాద్: ఉత్తరప్రదేశ్‌లో అయోధ్య ఉన్న లోక్‌సభ స్థానంలో బీజేపీని ఓడించినట్టే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓడించబోతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. అయోధ్య పరాభవమే అక్కడా ఎదురవుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని సైతం ఓడిస్తామన్నారు. "నేను చెబుతున్నది చాలా పెద్ద విషయం. అయోధ్యలో బీజేపీని మట్టికరిపించడం ద్వారా అద్వానీ ప్రారంభించిన రామ మందిర ఉద్యమాన్ని కూడా ఇండియా కూటమి ఓడించింది" అని పేర్కొన్నారు! శనివారం అహ్మదాబాద్‌లోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాహుల్ మాట్లాడారు. "కొన్ని రోజుల క్రితం గుజరాత్ బీజేపీ నేతలు మనల్ని బెదిరించారు. మన కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మనం గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వాన్నే ధ్వంసం చేయబోతున్నాం. బీజేపీని, మోదీని చిత్తుగా ఓడిస్తాం. ఇది రాసి పెట్టుకోవాలి. నూతన ఆరంభం ఇక్కడి నుంచే మొదలవుతుంది. మోదీ విజన్ అనే గాలి బుడగ గుజరాత్‌లో ఇప్పటికే బద్దలైంది. వారణాసి లోక్‌సభ స్థానంలోనూ మోదీ తక్కువ మెజార్టీతోనే గెలిచారు. అక్కడ మనం కొన్ని పొరపాట్లు చేశాం. లేదంటే మోదీ కచ్చితంగా ఓడేవారు. తొలుత అయోధ్యలో పోటీ చేయాలని మోదీ భావించారు. అక్కడ గెలిచే అవకాశం లేదని, రాజకీయ కెరీర్‌కే తెర పడవచ్చని బీజేపీ సర్వేయర్లు చెప్పడంతో వారణాసికే పరిమితమయ్యారు" అని ఎద్దేవా చేశారు. దైవాంశసంభూతుడైన మోదీకి సామాన్య మానవుల కష్టాలు అర్థం కావడం లేదన్నారు. అయోధ్య ఆలయ నిర్మాణానికి పేదల భూములు లాక్కున్నారని, పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు 'హస్తం' ప్రతి మతంలోనూ ప్రముఖంగా కనిపిస్తుందన్నారు.



## విలువలు వల్లిస్తూ, ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు కాంగ్రెస్‌పై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం

**రాహుల్ గాంధీ ద్వంద్వ విధానాలను మానాలి**

**ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి**

**రాజ్యాంగాన్ని అపహాస్యం చేయవద్దని కాంగ్రెస్ అగ్రనేతకు లేఖ**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఒక వైపు రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ, మరో వైపు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. గతంలో ఇతర పార్టీల నుంచి చేరికల విషయంలో బీఆర్ఎస్ పార్టీ చట్టబద్ధంగా వ్యవహరించిందన్నారు. రాజ్యాంగ నియమాలకు లోబడే ఆయా పార్టీల శాసనసభా పక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయని వివరించారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. ఓ వైపు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్తూ.. కాంగ్రెస్ కండువాలు కప్పుతుండగా, రాహుల్‌గాంధీ మాత్రం రాజ్యాంగ విలువల గురించి నీతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్వంద్వ విధానాలకు రాహుల్ గాంధీ స్వస్తి పలికి పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నా ఆరు గ్యారంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. తమ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ పని అయిపోయిందని కాంగ్రెస్ నేతలు విన్యాసాలు చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి అన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ ప్రాతినిధ్యం కేవలం 20 శాతం మాత్రమేనన్నారు. కానీ తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం 33 శాతం ఉందనే విషయాన్ని గమనించాలన్నారు. దీనిని బట్టే బీఆర్ఎస్ పార్టీ ఉందో లేదో కాంగ్రెస్ నేతలే తేల్చుకోవాలన్నారు.

### కాంగ్రెస్ ఆగడాలను జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తాం

పార్లమెంటులో రాహుల్ రాజ్యాంగాన్ని చేత పట్టు కుని దానినే అపహాస్యం చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో శనివా రం రాహుల్ గాంధీకి నిరంజన్‌రెడ్డి లేఖ రాశారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పటిష్టం చేస్తామని ప్రకటించిన రాహుల్ .. మరోవైపు బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలతో కరచాలనం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ద్వంద్వ విధానాలను జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తామని, రాహుల్ దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో రాహుల్‌ను బీజేపీ ఇక్కట్లకు గురిచేసిన సందర్భంలో పార్టీలకు అతీతంగా తాము సానుభూతి చూపిన విషయాన్ని నిరంజన్‌రెడ్డి గుర్తు చేశారు.

## ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

**ఆవాస గ్రామాలకూ మిషన్ భగీరథ చేరాలి**

**తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు**

హైదరాబాద్ : రాష్ట్రంలోని అన్ని ఆవాస గ్రామాలకు సురక్షిత మంచి నీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరే షన్‌తో అన్ని ఆవాసాలను అనుసంధానించాలని సూచించారు. కుళాయి ద్వారా రక్షిత మంచి నీరు అందని గ్రామాలను గుర్తించి తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి సీతక్క అధ్యక్షతన జరిగిన తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డు సమావేశంలో అధికారులు మిషన్ భగీరథ పథకంపై అధికారులు ఆడిట్ నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతాల్లో, అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీ ఆవాస గ్రామాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. పీఆర్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి, తెలంగాణ రూరల్ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి: బొత్స

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కాగా, ఇప్పటికీ అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన నేపథ్యంలో, నేడు ముఖ్యమంత్రుల కీలక సమావేశం జరగనుంది. హైదరాబాద్ లో ఈ సాయంత్రం 6 గంటలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారు. దీనిపై ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. విభజన సమస్యల పరిష్కారానికి ఇవాళ రెండు రాష్ట్రాల సీఎంలు సమావేశం కానున్న నేపథ్యంలో... పోర్టుల్లోనూ, టీటీడీ ఆస్తుల్లోనూ తెలంగాణ ప్రభుత్వం వాటాలు కోరుతున్నట్టుగా వస్తున్న వార్తలు ఏపీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని బొత్స తెలిపారు. అందుకే, పారదర్శకత కోసం, ప్రజలకు వాస్తవాలు తెలియడానికి వీలుగా ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తున్నానని బొత్స ట్వీట్ చేశారు.

## రాష్ట్ర ప్రయోజనాలపై రాజీపడితే ఊరుకోం

**తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని స్వాగతిస్తున్నాం: ఏలేటి**



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్ర యోజనాల విషయంలో రాజీపడితే చూస్తూ ఊరుకో బోమని బీజేఎల్పినేత ఏలే టి మహేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. విభజన సమస్యల పరిష్కారానికి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల భేటీని స్వాగతిస్తున్నామన్నారు. శనివా రం అసెంబ్లీ మీడియా హాల్ ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాము ఎన్నిసార్లు ప్రయత్నించినా స్పీకర్ ప్రసాద్‌కుమార్ అందుబాటులోకి రావడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే స్పీకర్ తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికే ఈ అంశం హైకోర్టులో కేసు ఉందని, తాము అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సర్కార్ పెద్దలు, వివిధ ట్యాక్సుల పేరుతో అవినీతికి పాల్పడిన తీరును తాను వాస్తవాలతో బయటపెట్టానని తెలిపారు. ముఖ్యంగా సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్రానికి నివేదిక ఇచ్చామని, త్వరలోనే విచారణ జరుగుతుందని తెలిపారు.

### వంద కోట్లు ముడుపులు చెల్లించాలేమో..

గత ప్రభుత్వంలో సర్పంచులు లక్షల రూపాయలు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేయించారని, కానీ, కేసీఆర్ సర్కారు ఆ పనులకు సంబంధించిన నిధులు విడుదల చేయలేదని ఏలేటి చెప్పారు. 'రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం ఒక్కో పంచాయతీలో రూ.3 లక్షల నుంచి రూ.కోటి వరకు బకాయి ఉన్నట్లు సర్పంచులు చెబుతున్నారు. ఈ లెక్కన రాష్ట్రం మొత్తమ్మీద రూ.1000 కోట్లకు పైగా బిల్లుల బకాయి ఉన్నట్లు సమాచారం. పది శాతం కమీషన్లు ఇస్తే తప్ప ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. వెయ్యి కోట్లకుపైగా ఉన్న పెండింగు బిల్లులను క్లియర్ చేసేందుకు పది శాతం కమిషన్ అంటే.. వంద కోట్లు ముడుపులు చెల్లించాలేమో'అని మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

### ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు

ఎల్కతుర్తి జులై 6 జనసముద్రం న్యూస్ ధర్మ సమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మాట్లాడుతూ..... మండలంలోని కోతుల నడుమ గ్రామం,బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల భవనం పశువులకు స్థావరంగా ఉన్నది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. పాఠశాలలోని వంటగది, టాయిలెట్స్ నిరుపయోగంగా ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక చిన్న వర్షానికి పాఠశాల పరిసరాలు బురద మాయమై పోతున్నాయి. ఈ పాఠశాలలో విద్యార్థులను చదివించాలంటే తల్లిదండ్రులు భయపడి, చాలా ఇబ్బందులు పడి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు.చాలా పేదరికం అనుభవిస్తున్న పిల్లలు మాత్రమే తప్పనిసరిగా ఈ పాఠశాలకు వస్తున్నారు. పాఠశాల పరిస్థితులు చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరంతరం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే గ్రామంలో కరీంనగర్ రోడ్డు విస్తరణలో ధ్వంసమైన మరో ప్రాథమిక పాఠశాల భవనాన్ని, ఇప్పటివరకు నూతన నిర్మాణాన్ని చేపట్టలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు, పేదలు బలహీనవర్గాలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను ఒక ప్రణాళిక ప్రకారంగా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ కాలనీ పాఠశాలను మరమ్మత్తులు చేయాలని, రోడ్డు విస్తరణలో భాగంగా ధ్వంసమైన పాఠశాల భవనాన్ని తక్షణమే నూతనంగా నిర్మించి పేద విద్యార్థులకు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంఛార్జిగా ఉప్పల వెంకటేష్ కు ఇవ్వాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ వెల్దండ,జూలై,07(జనసముద్రం న్యూస్)బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పదవి తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసు, చంద్రశేఖర్ లు అన్నారు,మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస మాట్లాడుతూ,కల్వకుర్తి నియోజకవర్గం లో గత పది సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన నాయకుడు ఉప్పల వెంకటేష్అని అన్నారు,అలాగే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నాయకులను ముందుండి నడిపించే నాయకుడు ఉప్పల వెంకటేష్ అని అన్నారు,ఇప్పుడు వచ్చే లోకల్ బాడీ ఎన్నికలకు ఇంచార్జ్ పదవి ఉప్పల వెంకటేష్ కు ఇస్తే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు

## అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ తండ్రి మృతి.



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 7: హుజూరాబాద్ మండలం లో పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన వైద్యుల రాజిరెడ్డి (సోమిరెడ్డి 78) అనారోగ్యం తో కన్నుమూశారు.గత కొంత కాలం గా అనారోగ్యం తో బాధపడుతూ శనివారం ఉదయం చనిపోయారు.రాజిరెడ్డి కి కుమారుడు ముకుందం రెడ్డి మాజీ ఎంపీటీసీ కాగా,కూతురు సమత ఉన్నారు..వారి మృతి కి పలువురు సంతాపం తెలిపారు..సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ ఉన్నారు.



## విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 7: శనివారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజరాబాద్ మండలం సిరసపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల డిపెప్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ( రిటైర్డ్ టీచర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ చక్రధర్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధురమ్మ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేలాగా ఎదగాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కోయల్ కార్ దుర్గాజి విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రానైట్ యజమానుల ఆగడాలకు హద్దు లేదు పట్టించుకునే అధికారులే లేరు



ఎల్కతుర్తి జులై 6 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని గ్రానైట్ ఫ్యాక్టరీలో ఓ లారీలో గ్రానైట్ డస్ట్ తరలిస్తుండగా డోర్ ఊడిపోయి మొత్తం రోడ్డు మీద పడిపోయింది. అర కిలోమీటర్ దూరం వరకు డస్ట్ పడిపోవడంతో అటు వైపు వెళ్లే రైతులు, కూలీలను తరలించే ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి ఓ జేసీబీ వచ్చి డస్ట్ ను తొలగించింది. లారీ ఎవరిదో, ఆ జేసీబీ ఎవరిదో తెలియదు. ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నా అడిగే వారే లేకుండా పోయారు. యాజమాన్యాలను అడిగితే పట్టించుకోవడం లేదు. కేవలం రైతుల ఎడ్లబండ్ల బాటను వెడల్పు చేసి, భారీ వాహనాలను నడిపిస్తున్న గ్రానైట్ యజమానులు.. నెలనెలా రెండున్నర లక్షల రూపాయలు రోడ్డు మరమ్మతులకు ఉపయోగిస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారు..

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 7:భారత మాజీ ఉప ప్రధాని, సీనియర్ పార్లమెంటేరియన్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమం హుజురాబాద్ లోని బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ రొంటాల సుమన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రోడ్ లో జగ్జీవన్ రామ్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత ఉప ప్రధానిగా, వ్యవసాయ మరియు రక్షణ శాఖ మంత్రిగా వివిధ పదవులను సమర్ధవంతంగా నిర్వహించాడన్నారు. భారతదేశం పైన విదేశీ శక్తులు దండెత్తినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని వారిని ఓడించి భారత దేశానికి విజయాన్ని సాధించారని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రవేశపెట్టి అధిక దిగుబడిని అందించే విత్తనాలను ప్రవేశపెట్టి అధిక జనాభా గల భారతదేశంలో ఆహార కొరతను తీర్చారు. అదే విధంగా అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పార్లమెంట్ లో చట్టాలను రూపొందించి వాటిని అమలు చేయుటలో క్రియాశీలక పాత్రను నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో దళిత, బహుజన ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జ్యోతిరావు పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ ,అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలీక్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, ఎర్ర శ్రీధర్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తునికి సమ్మయ్య, చందుపట్ల జనార్ధన్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, బోరగాల సారయ్య, కలవల మల్లయ్య అంబాల రవీందర్, ఎర్ర కుమార్, రామ్ రాజేశ్వర్, వేల్పుల భాస్కర్, అరికిళ్ల ఐలయ్య, గాజుల సంపత్, వేల్పుల భాస్కర్, కొంకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు

జన సముద్రం న్యూస్ జమ్మికుంట 7:అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ మరియు పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వ చుడాలని విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇల్లందుల శ్రీనాథ్, మొలుగూరి వినయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై ఆరోపణలు చేస్తే సహించం

### సీతక్కపై కాదు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి ..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 6 మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సల్మాన్ పాషా. ప్రజా నాయకురాలు, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడే ప్రజా నాయకురాలు మంత్రి సీతక్క పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా చేస్తున్నటువంటి దుష్ప్రచారాన్ని మరియు సీతక్క పై చేస్తున్న ఆరోపణలపై చూస్తూ ఊరుకోబోమని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సల్మాన్ పాషా హెచ్చరించారు. సోషల్ మీడియాలో సీతక్క పై జరుగుతున్న అసత్య ప్రచారం పై సల్మాన్ పాషా ఒక ప్రకటనను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం... ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టలు పెట్టారని పేర్కొన్నా రు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారానీ, నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని అయన పేర్కొన్నారు..కరోనాకాలంలో ఎవరికివారు అన్నట్టుగా ఉంటే సీతక్క మాత్రం మారుమూల పల్లెలకు సైతం వెళ్ళి ఆహారపదార్థాలు అందచేసిన మహా నాయకురాలు అనీ,సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చింద అని తెలిపారు..నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకురాలిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసే టిఆర్ఎస్ సోషల్ మీడియా మీద సైబర్ క్రైమ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రజా పాలనలో ప్రజల కొరకు పనిచేసే ప్రజా నాయకుల మీద కాదు ప్రజా సమస్యల మీద ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు..

## కోహెడలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు!

### మొక్కలు నాటిన బిజెపి నాయకులు



జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 6 (కోహెడ ప్రసాదరావు) భరతమాత ముద్దుబిడ్డ భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు త్యాగశీలి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భముగా తలపెట్టిన వృక్షోత్సవంలో భాగంగా శనివారం మొక్కలను నాటారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ శ్యాంప్ర సాద్ ముఖర్జీ వంటి గొప్ప మహనీయుడు ఉండాలని ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొనియాడారు.ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలుపుతూ, బిజెపి జాతీయ రాష్ట్ర జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు తల్లితో కలిసి మొక్కలు నాటాలనే ఆదేశానుసారం తో తమ మాతృమూర్తి కోహెడ గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ ఖమ్మం వెంకటవ్వనారాయణ తో కలిసి ఐదు మొక్కలు నాటడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం తెలిపారు. ఈయనతోపాటు తాజమాజి కోహెడ ఖమ్మం స్వరూప, బిజెపి కోహెడ గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ సాగర్ గౌడ్ లు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి..

“అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమర యోధుడు మన భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్” గారి వర్ధంతి సందర్భంగా మన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ మీ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, నేరేళ్ళ మహేందర్ గౌడ్, మేకల తిరుపతి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, గంట కిరణ్ రెడ్డి, 19వ వార్డ్ యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల రాజ్ కుమార్ ఆలేటి సుశీల, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత,బండారి సదానందం, పుల్ల రాధ ,కడారి తిరుమల, రేణుకా, గోస్కుల రిబ్కా, సునిత, వేల్పుల విజయ్ నర్సింగ్, రాకేష్ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నడం జరిగింది



## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 7:భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు గారి అధ్యక్షతన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని 34 వ బూత్ లో అమ్మకు గుర్తుగా ఒక మొక్క నాటి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు, పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు,పట్టణ ఉపాధ్యక్షులు యాళ్ల సంజీవరెడ్డి, తిప్పబత్తినీ రాజు, బిజెవైఎం అద్యక్షులు పంజాల మనోజ్, శక్తి కేంద్ర ఇన్చార్జి కొలిపాక వెంకటేష్, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, నల్ల అజయ్,బొల్లోజు వినయ్, రాపాక రాజు, తాళ్లపల్లి దేవేంద్ర, తుర్పటి సాగర్, సీనియర్ నాయకులు, బచ్చు కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 6 ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ లక్ష్యాలను వంద శాతం సాధించేలా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో మొక్కలు నాటే ప్రదేశాలు గుర్తించి మొక్కలు నాటలని అధికారులను అదేశించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు . జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్స్ కలిపి పోలీస్ శాఖ తరపున లక్ష మొక్కలు టార్గెట్ పెట్టుకున్నాం అన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య డిఎస్పీ తిరుపతి రావు,సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఆర్ఐలు భాస్కర్, సాంబాశివారావు, అనిల్, మరియు అధికారులు, సిబ్బంది.



## శనివారం నాడు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) అంగన్వాడి కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల, ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో ఓపి పెంచాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, వారికి కావలసిన వసతులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ నిరంతరం అందేలా చూడాలని, డిజిటల్ విద్యా బోధనలు కంప్యూటర్స్ ల్యాబ్ ద్వారా నిర్వహించాలని, నిత్యం మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వసతి గృహాల్లో ఉండే బాలికల రక్షణ నిమిత్తం నిత్యం పర్యవేక్షించాలని, ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందిస్తూ, ప్రైమరీ విద్యను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని, ఉపాధ్యాయుల హాజరు పట్టిక వివరాలను పరిశీలించి, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థిని ,విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి హాజరు అయ్యేలా చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో డా విరాజిత, సహాయ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సత్యవతి, ప్రధాన ఉపాధ్యాయులు వహీద్, ఉప్పలయ్య, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఏంపీఓ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# సైబర్ హైజీన్ (సైబర్ పరిశుభ్రత) పోస్టర్ విడుదల చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రంలో న్యూస్ జులై 6 మహబూబాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ గారి చేతుల “సైబర్ హైజీన్” అనే పోస్టర్ విడుదల చేయడం జరిగింది, ఇందులో సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలి అంటే చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు గురించి ప్రచురించడం జరిగింది..ఈ పోస్టర్ ను ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, గవర్నమెంట్ ఆఫీసులు, స్కూల్స్,కాలేజెస్ మరియు ఇతర ప్రదేశాల్లో అంటించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించడం దీని లక్ష్యం చేయవలసిన పనులు– ధృడమైన మరియు పొడవైన పాస్వర్డ్ లను ఉపయోగించాలి మరియు వాటిని తరచుగా మార్చుతూ ఉండాలి– మీ సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత సెట్టింగ్స్ ఉపయోగించి మరియు వాటిని ప్రైవేట్ గా ఉంచాలి– ఉపయోగంలో లేనపుడు మీ కంప్యూటర్ మరియు మొబైల్ ఫోన్ లాక్ చేయండి– మీ ఆన్లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రామాణీకరణ( టూ ఫ్యాక్టర్ ఆథెన్టికేషన్) ఉపయోగించండి– మొబైల్ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసేటప్పుడు కాల్స్, కాంటాక్ట్స్, మెసేజెస్, మీడియా మరియు లోకేషన్ ఆక్సెస్ అవసరం ఐతేనే ఆలోచించి ఇవ్వండి– వెబ్సైట్ బ్రౌస్ చేసేటప్పుడు ముందు లో // కోసం తనిఖీ చేయండి చేయకూడని పనులు – అపరిచితులు పంపిన లింక్స్ లేదా వెబ్సైట్ లలో పాప్ అప్స్ క్లిక్ చేయకూడదు– అపరిచిత వ్యక్తులకు మీ బ్యాంకు కార్డు యొక్క తో సహా మీ వ్యక్తిగత సమాచారం, ఓటిపి క్రెడిట్/డెబిట్ కార్డు సమాచారం చెప్పకూడదు – తప్పుడు సూచనలు చేస్తూ మెయిల్స్ లలో పోర్న్ సైట్లు విక్షించమని మీకు వచ్చే సందేశాలను నమ్మవద్దు– మీ స్నేహితులు బంధువులు లేదా పై అధికారుల యొక్క వాట్సాప్ డీపీ లతో డబ్బును అడిగినట్లయితే నమ్మకండి – నమ్మదగని మూలం నుండి వచ్చిన మెయిల్స్ లేదా అటాచ్మెంట్ ఓపెన్ చేయవద్దు – మీ కంప్యూటర్లు/ మొబైల్ లలో అసురక్షిత /అన్ వెరిఫైడ్ ప్రోగ్రామ్ లను ఇన్స్టాల్ చేయవద్దు– ఎనీ డెస్క్ లేదా టీం వ్యూయర్ వంటి రిమోట్ అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకండి– ఓపెన్/పబ్లిక్ వైఫై నెట్వర్క్



లను ఉపయోగించవద్దు – పబ్లిక్ ప్రదేశాలలో యు ఎస్ బి పోర్టులతో చార్జింగ్ పెట్టకండి– పార్ట్ టైం జాబులు లేదా వర్క్ ఫ్రం హోం అని వచ్చే కాల్స్ లేదా సందేశాలను నమ్మకండి మరియు రెస్పాండ్ అవ్వకండి– స్టాక్స్ లో/ ఐపిఓ ఎస్ లో పెట్టుబడి పెట్టే ముందు నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం పట్ల జాగ్రత్త వహించాలి ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా సైబర్ నేరాల బారిన పడవద్దని ఫోన్ కు వచ్చే ఎటువంటి అసంబంధిత లింక్ ను ఓపెన్ చేయవద్దని బ్యాంకు వివరాలు ఓటీపి పాస్వర్డ్స్ ఎవరికి తెలియచేయవద్దని అనుకోని విధంగా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి డయల్ చేయండి లేదా www.cybercrime.gov.in కు లాగిన్ చేసి కంప్లైంట్ నమోదు చేయవలసిందిగా ఎస్పీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ శ్రీనివాసరావు , డీఎస్పీ మహబూబాబాద్ తిరుపతి రావు,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, రూరల్ ఎస్.ఐ దీపిక, గన్ మెన్ శ్రీధర్ పాల్గొన్నారు.

# కల్లు గీత కార్పొరేషన్ కు కమిటీని నియమించి 5,వేల కోట్ల నిధులు విడుదల చేయాలి

## మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 6 హైదరాబాద్ నాగోల్ లోని రాష్ట్ర కార్యాలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ కోశాధికారి ఏవి బాలేషం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, మాట్లాడుతూ:– తెలంగాణ ప్రభుత్వం వెంటనే కల్లు గీత కార్పొరేషన్ కు నూతన కార్యావర్గాన్ని నియమించి 5, వేల కోట్ల రూపాయల నిధిలు కేటాయించి కల్లు గీత వృత్తిని ఆధునీకరించాలని, గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించి ప్రమాధాలను నివారించాలని, ప్రమాదబీమా 10 లక్షల హామీని అమలు చేయాలి ఎలాంటి నిబంధనలు లేకుండా, ఆగస్టు 18 న 374 వ జయంతి లోపు ట్యాంక్ బాండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి జనగామ జిల్లాను పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేసి గెజిట్ విడుదల చేయాలి, గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలను ఇవ్వాలి, ఏజెన్సీ లోని గౌడ కులస్తులను ఎస్టీలుగా గుర్తించి వారి లైసెన్సులను రెన్యువల్ చేయాలి, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ప్రమాదా బీమాలకు వెంటనే నిధులు కేటాయించాలి. ఈనెల 15 నుండి 30 వరకు అన్ని జిల్లాల సమావేశాలను నిర్వహించి ఆగష్టు 18 నుండి 25 వరకు 374 వ పాపన్న గౌడ్ జయంతి వారోస్తావాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని, పాడి కౌశిక్ రెడ్డి బలయిన వర్గానికి చెందిన



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి లేకుంటే మోకుదెబ్బ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేసి పాడి కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడి చేయడం జరుగుతుంది అని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిబూడిగే భద్రసేన గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కేసరి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు కొండ్ర మనోహర్ గౌడ్, కదిరే ఆంజనేయులు గౌడ్,ఊరుగొండ చెంద్రశేఖర్ గౌడ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మెరుగు క్రిష్ణ గౌడ్, బాలగొని రేఖ గౌడ్, మాక్తల శైలజ గౌడ్, కుంచ సాయి కిరణ్, గొల్ల పల్లి సాయగౌడ్,ఓంకార్ గౌడ్, లతో పాటు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్సులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం ఘనంగా 39వ, వర్ధంతి వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన బీసీ నేత పిడిశెట్టి రాజు

జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 6: (కోహెడ ప్రసాదరావు)భారత స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 39వ, వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఈ మేరకు బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. బాబు జగ్జీవన్ రాం ఏప్రిల్ 5, 1908 న, బీహార్ రాష్ట్రంలో జన్మించాడు. తల్లిదండ్రులు వసంతీదేవి, శోభీరామ్. ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని ఈ సందర్భముగా పిడిశెట్టి రాజు వెల్లడించారు.క్విట్ ఇండియా ఉద్యమంలో జగ్జీవన్‌రామ్ చురుగ్గా పాల్గొన్నారని, బీహార్‌లో గొప్ప ప్రజా ఉద్యమాన్ని నడిపాడని గుర్తు చేశారు. జగ్జీవన్‌రామ్ ఈ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకోసం అనేక సభా, సమావేశాలు,ర్యాలీలను నిర్వహించిన విషయాలను వల్లె వేశారు.స్వాతంత్ర్యం అనంతరం భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించి మంచి పేరు గడిచారని గుర్తు చేశారు. జగ్జీవన్‌రామ్ గొప్ప రచయిత ఈయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారని,భారతదేశంలో సవాళ్ళు జీవన సరళి వ్యక్తిత్వ వికాసం అను రెండు విశిష్ట గ్రంథాలను జగ్జీవన్‌రామ్ రాశారని ఈ సందర్భంగా పిడిశెట్టి రాజు పొగిడారు. ఆయన గొప్ప సమ్మోహన శక్తి గల వక్త. విస్తృత అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వవిద్యాలయం జగ్జీవన్‌రామ్‌కి ‘డాక్టర్ ఆఫ్ సైన్స్’ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం జరిగినట్లు వివరించారు. ప్రజలు జగ్జీవన్‌రామ్ ను ప్రేమగా ‘బాబూజీ’ అని పిలిచేవారని,1986 జూల్కె 6వ తేదీన బాబూజీ భౌతికంగా మనను వీడారని, యావత్తు భారతజాతి ఘనంగా నివాళులర్పించిందని,.ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాతీ య



బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ముంజ మల్లయ్య గౌడ్, మహాత్మా జ్యోతి రావు పూలే,అంబేద్కర్ నవ నిర్మాణ సమితి రాష్ట్ర నాయకులు ఎనగందుల కొమురయ్య పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సన్మానం బీసీ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించిన చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

**సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్**

**ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు**

**జర్నలిస్టులను సన్మానించుకోవడం గర్వంగా ఉంది**

**దేవరకొండ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :6జర్నలిస్టులు సమాజంలో ఫోర్త్ పిల్లర్ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక ఐబీ లో నూతనంగా ఎన్నికైన దేవరకొండ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అధ్యక్షులు కార్యవర్గం కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా జర్నలిస్టుల పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం సమాజ విధి అని అన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు పిఎస్టీలు మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. బి సి ఏ ద్వారా అవార్డులను అందజేశారని మంచి మార్గంలో పయనించే వారిని ప్రోత్సహించడంలో బీసీ సంఘం ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గాదే గిరిధర్ రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి,శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులుగా జులూరు వెంకటయ్య గౌడ్ ,ముదిగొండ రాందాస్ ,సింగం నారాయణ,సహాయ కార్యదర్శి గా దర్శనం విష్ణు,ప్రచార కార్యదర్శి గా . ముషిని అంజనకుమార్, సయ్యద్ అజ్మతుల్ల ,పులిజాల గోవర్దన్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.బీసీ సంఘం నాయకులు కురేళ్ల కృష్ణమాచారి, చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య, సిరందాసు జగదీశ్వర్, నక్క వెంకటనారాయణ, బ్రహ్మాచారి, అంజయ్య, చీత్రియాల శ్రీనివాస్ , లయన్ పగిడిమర్రి శ్రీనివాస్, రామకృష్ణ చారి, కృష్ణ,తిరందాసు వెంకటేశ్వర్లు,పగిడిమర్రి యాదగిరి,బాలస్వామి, ఇలియాస్ బాబా,దువ్వ ప్రవీణ్,సూర్య చంద్ర మౌళి, జర్నలిస్టులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సన్మానం.

జన్నారం జన సముద్రం న్యూస్ : మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని దేవునిగూడ, గ్రామంలో శనివారం రోజున రాథోడ్ ఈశ్వర్, గంగుల సాయి వర్ధన్, పదవ తరగతి పరీక్షల లో 10/10 సాధించినందుకు గాను ఆ విద్యార్థులను ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శశికళ ఎంపిడిఓ, మండల పంచాయతీ అధికారి రమేష్, ఏపీఓ రవీందర్, మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరిత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాజారావు, రమేష్, రాజశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కమిటీ ల పేరుతో కాలయాపన చేస్తూ రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నది అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ధ్వజమెత్తారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారుల జిల్లా అధ్యక్షుల సమావేశం రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం లోని వ్యవసాయ క్షేత్రంలో జరిగింది . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతు కు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ను ఇక ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ నెల 8,9 తేదీల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆద్వర్యం లో అన్ని మండల కేంద్రాల్లో రైతులకు 2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా ఆర్థిక తోడ్పాటు పంటల బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెమొరాండం తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వనున్నట్టు అలాగే ఇదే డిమాండు తో అన్ని జిల్లా కేంద్రాల్లో కిసాన్ మోర్చా ఆద్వర్యం లో రైతు సత్యాగ్రహ దీక్ష జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తామని వీటిని జయప్రదం చేయాలని ఆయన కిసాన్ మోర్చా శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల నుండి పారిపోయే ప్రయత్నం చేస్తున్నది అని ఇదే పరిస్థితి కొనసాగితే రైతులతో కలసి ప్రత్యక్ష కార్యాచరణ కు దిగాలని కిసాన్ మోర్చా శ్రేణులకు పిలుపునిచ్చారు . సమావేశ నేపథ్యం లో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పురస్కరించుకొని కిసాన్ మోర్చా నాయకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించి జాతీయ పార్టీ పిలుపు మేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాపయ్య గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మారిపల్లి అంజయ్య, జగన్ మోహన్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, కుండె వెంకటేష్, కాసాని వెంకటేష్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూనేటి కిరణ్ గౌడ్, సింగిడి కృష్ణా రెడ్డి, తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, నిరంజన్ రెడ్డి, నరసింహ రెడ్డి, మహిపాల్, గోవర్ధన్ గౌడ్ చిలుకూరి రమేష్, కిసాన్ మోర్మోర్చా రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వివిధ జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు , రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 6 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోట గడ్డ గ్రామంలో కొంతకాలం పెరాలసిస్ తో బాధపడుతున్న మంచం లో ఉంటున్న టువంటి పులిపాటి నరసయ్య గత రెండు రోజుల క్రితం ఎమ్మె ల్యే కోటగడ్డ పర్యటించిన సందర్భంగా గ్రామపాటి అధ్యక్షు డు నల్లబెల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యేని నరసయ్య వద్దకు తీసుకెళ్లగా ఎమ్మెల్యే తనని పరామర్శించి ఆర్థిక సాయంగా 5000 రూపాయలు అందించినారు నరసయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య కృతజ్ఞతలు తెలిపారు మరియు గ్రామ అధ్యక్షుడు నల్లవెల్లి శ్రీనివాస నూతక్ మధుసూదన్ రావు నల్లబెల్లి వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యూనిట్

## నెలవారి కార్యవర్గ సమావేశం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :6అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ అధ్యక్షతన నెలవారి కార్యవర్గం సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఈనెల 11వ తేదీన జిల్లా స్థాయిలో పెన్షనర్స్ సమస్యలు పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయు కార్యక్రమంలో సభ్యులు అధిక సంఖ్యలో పాలుగొనాలని కోరనైనది. మరియు ఇతర సమస్యలగూర్చి చర్చించడం జరిగినది. అనంతరం కోశాధికారి పంగునూరు లింగయ్య ఈ మాసం ఆర్థిక నివేదిక సమర్పించి ఆమోదం పొందినారు. అనంతరం డిండి మండల పరిషత్ అధ్యక్షురాలు వి సునీత రిటైర్ పదవీవిరమణ పొందిన సందర్భంగా మరియు వారి భర్త ఎమ్ జనార్ధనరావు రిటైర్డ్ 70 వ పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువతో సత్కరించి పుష్పగుచం అందజేసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు భవన నిధికి 10,116 చందా అందజేసినారు. మరియు 50 స్టీల్ ప్లేట్స్ అందజేయుటకు సమ్మతించినారు. వారికి పుట్టినరోజు మరియు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. మరియు శ్రీమతి మాలతమ్మ జగపతిరావు రిటైర్డ్ పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. వారు సమావేశం అనంతరం హాజరైన అందరికి భోజనాలు ఏర్పాటు చేసినారు. అన్నదాత సుఖీభవ. అనంతరం హాజరైన మిత్రులందరికీ కార్యదర్శి అంకం చంద్రమౌళి ధన్యవాదములు తెలియజేసినారు



## భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రజా సంఘాలు దళిత సంఘాలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :6భారత వారి 38వ వర్ధంతి వేడుకలను దేవరకొండ స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి నివాళులర్పించిన ప్రజాసంఘాలు దళిత సంఘాల నాయకులు .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీ జాతీయాధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 50 సంవత్సరాలు పార్లమెంట్ ఎంపీగా ,30 సంవత్సరాలు కేంద్రమంత్రి కార్మిక శాఖ మంత్రి ,వ్యవసాయ శాఖ , రైల్వే శాఖ మంత్రిగా దేశానికి అనేక సేవలు చేశారు. హరిత విప్లవాన్ని సృష్టించిన మొదటి తరం నాయకుడు. స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు, బడుగు బలహీన వర్గాల దళిత గిరిజనుల కోసం అనేక సంస్కరణలు చేపట్టి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి ,మాజీ కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య, ఎర్ర ఆంజనేయులు, హరికంటి యేసయ్య, పొట్ట ఇదయ్య, పండ్ల రఘురాములు ,నల్ల మహేష్, గ్యార నరసింహ, అటికేశ్వరం శంకర్ ,నాగరాజు, సుమన్ ,సంజీవ ,కొత్తపల్లి రాములు, దున్న ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి.

**రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి.**

**పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి.**

**విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి**

**బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :6 జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పట్టణ ములో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ. ..... ..పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు ఫీజు రియం బర్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి అని ఆయన కోరారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియ మించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి అని ఆయన అన్నారు.విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.



## ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి

తుంగతుర్తి ప్రతినిధి జులై 6 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు, దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 38వ వర్ధంతి వేడుకలను శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ క్లబ్, జాంబవంత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో.... టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాడికొండ సీతయ్య, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల వెంకటేష్, జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, మల్లెపాక రాములు , కొండగడుపుల శ్రీకాంత్, చింతకుంట్ల సురేష్, పత్తపురం సాయిరాం , బొంకురి సాయి,కడియం గోపి,ఏపూరి మహేష్, గడ్డం నితిన్, తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తిలో ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘం అంతర్జాతీయ వేడుకలు

## డిసిసిబి డైరెక్టర్ సింగల్ విందు చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 6 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక రైతు సేవ సహకార సంఘం కార్యాలయం తుంగతుర్తిలో 102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు సహకార జెండాను ఎగురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతం కోసం పాలకవర్గం కృషి చేయాలని రైతులు అందుబాటులో ఉన్న విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలని ప్రభుత్వం త్వరలో రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నట్లు డిసిసిబి చైర్మన్ గుడిపాటి సైదులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో.... సొసైటీ పెండం యాదగిరి రామచంద్రు మసీదు బిక్షం రెడ్డి రవీందర్ రెడ్డి యాకయ్య సాంప్రనాయక్ అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ సొసైటీ ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు సొసైటీ సిబ్బంది యాదగిరి మహేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ రాబోయే వర్షాల దృష్ట్యా భద్రాచలం వద్ద గోదావరి నది వద్ద నీటిమట్టాన్ని పరిశీలిస్తూ పెరిగే క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అధికారులకు సూచించారు.కూనవరం రోడ్డులో నూతనంగా నిర్మితమవుతున్న కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు.అధికంగా వర్షాలు పడి వరదలు సంభవిస్తే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా సన్నద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.

**భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

రాబోయే వర్షాల దృష్ట్యా గోదావరి నది పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.గంజాయి రవాణా,గుట్కా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని



అన్నారు.బాధితులకు సత్వర న్యాయం అందేలా భాద్యతగా వ్యవహరించాలని సూచించారు .అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ ఐపిఎస్, భద్రాచలం సీఐ సంజీవరావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ట్రాఫిక్ ఎస్సై మధుప్ర సాద్,ఎస్సై విజయలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మైనంపల్లి అభివృద్ధికి అడ్డుపడుతున్నాడు అంటే సహించేది లేదని


మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 06:మైనంపల్లి అభివృద్ధికి అడ్డుపడుతున్నాడు అంటే సహించేది లేదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం ఆనంద్ బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో మైనంపల్లి హనుమంతరావు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని నాయకులు మైనంపల్లి మీద బురదజల్లేందుకు తప్పుడు ఆరోపణలతో అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరైనది కాదని ఇలాంటి తప్పుడు మాటలు ముందు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గతంలో కాంట్రాక్టర్లకు బిల్లు రానప్పుడు మైనంపల్లి హనుమంతరావు అండగా నిలబడి బిల్లులు ఇప్పిస్తానని భరోసా ఇచ్చి అభివృద్ధి పనులు చేపించారని అలానే ఆర్టీసీ కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులకు కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో భరోసా ఇచ్చి పనులు చేయమని చెప్పితే దానిని మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్టీసీ కాలనీ ఎమ్మెల్యేకు ప్రజల నుంచి జరిగిన నిరసనను దాడిగా చిత్రీకరించి మైనంపల్లి పై బురదల్లితే సహించమని మైనంపల్లి పుణ్యాన గెలిచిన కార్పొరేటర్లు మైనంపల్లిని విమర్శిస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్



యాదవ్, చంద్రశేఖర్, జి ఎన్ వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, బి కే శ్రీనివాస్, మోతే సాయికుమార్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, హరి గౌడ్, వినయ్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు ఇందిరా ప్రియదర్శిని, చెన్నారెడ్డి, గడప దేవేందర్, పంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వైసిపి పాలనలో అంతా అక్రమాలు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 6"వైసిపి పాలన అంతా అస్తవ్యస్తం – అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజా ధనాన్ని దోచుకున్న దోపిడి దారులపై చర్యలు తీసుకుంటాం – వత్తిళ్లకి లొంగీ వైసిపి నాయకుల అక్రమాలకు అండగా నిలబడటం వల్లే నేడు కొందరు అధికారులు ప్రజల ముందు తలదించుకునే పరిస్థితి వచ్చింది – ఇకపై ఇలాంటి అవినీతి అక్రమాలు కొనసాగనివ్వం": పెదవేగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యపెదవేగి మండలం పెదవేగి లోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్పగుచ్ఛాలు అందించి మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ మూర్తి, వెంకట రమణ – కార్యాలయ అవరణలో మొక్కను నాటిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గతంలో అదే కార్యాలయంలో తాను స్వయంగా నాటిన మొక్కలు నేడు చెట్టుగా మారిన వాటిని చూసి వాటిని సరిగా పట్టించుకోక పోవడంతో చెట్లకు ఉన్న అదనపు కొమ్మలను తానే స్వయంగా కత్తిరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమావేశంలో మండల పరిధిలోని పలు శాఖల పనితీరును సమీక్షించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – వైసిపి నాయకుల అక్రమాల భాగోతం వల్ల సరైన వివరాలు చెప్పలేక సతమతం అయిన పలు శాఖల అధికారులు – సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సర్వసభ్య సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కామెంట్స్ "వైసిపి పాలనలో వ్యవస్థలు మొత్తం సర్వ నాశనం చేశారు – దెందులూరు నియోజక వర్గం మొత్తం అస్తవ్యస్తంగా మారింది– అక్రమాలకు పాల్పడి ప్రజాధనాన్ని దోపిడి చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం – వత్తిళ్లకి తలొగ్గి వైసిపి నాయకుల అవినీతి, అక్రమాలకు కొమ్ము కాసిన ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది – ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు



సంపాదించుకున్న అధికారులు, సిబ్బంది అంతా వైసిపి నాయకుల అక్రమాలకు అండగా నిలబడటం వల్ల ఈరోజు ప్రజల ముందు తలదించుకునే పరిస్థితి వచ్చింది. దివ్యాంగులకు అందాల్సిన ఫించన్లను కూడా కాజేసి మెక్కిన దిగజారుడు వ్యక్తులు దెందులూరు వైసిపి నాయకులుగా ఉండటం నియోజకవర్గానికే సిగ్గు చేటు – అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయి – దోపిడీకి గురైన ప్రజా దనాన్ని తిరిగి రికవరీ చేస్తాం. గ్రామాల వారీగా వైసిపి నాయకులు చేసిన అవినీతి అక్రమాలను మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచుతాం".ఈ సమావేశంలో పెదవేగి గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ మూర్తి, ఎంపీడీఓ వెంకట రమణ, డిప్యూటీ తహసీల్దార్ రామారావు, పెదవేగి మండలం పార్టీ అధ్యక్షులు బోప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్లు, క్లస్టర్ ఇంచర్జిలు, పలువురు సీనియర్ నాయకులు, పలు విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## మాచర్ల లో జరిగిన ఎంఈవో వేముల నాగయ్య పదవీ విరమణ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, జూలై 6, మాచర్ల.ఎంఈవో వేముల నాగయ్య పదవీ విరమణ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్ లో గల శ్రీగౌతమ్ హైస్కూల్ లో శనివారం జరిగింది. నాగయ్య దుర్గి, రెంటచింతల, మాచర్ల మండలాల ఎంఈవో గా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి సాయితేజ బ్రిలియంట్ హైస్కూల్ డైరెక్టర్ ధూపాటి శ్రీనివాసరావు మరియు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు , విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్ద కడబూర్ మండల ఇన్చార్జి రవికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బుజ్జప్ప ఆధ్వర్యంలో, జై భీమ్ MRPSపెద్దకడబూర్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము మాదిగ అంబేద్కర్ ఆవరణ నందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాన్ని అభ్యున్నతిలోకి తీసుకొచ్చేందుకు పోరాడిన యోధుడు,జనం కోసం జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసి, 50 ఏళ్ల రాజకీయ జీవితం పోరాటానికి అంకితం చేసి,దేశంలోనే దళితుల్లో ఉప తొలి ప్రధానిగా పనిచేసి రాజకీయ జీవితంలో ఒక్క మచ్చ లేకుండా ఆయన ప్రత్యర్థులు పార్టీలతో శభాష్ అనిపించుకొని, 1986 సంవత్సరం జూలై 06 వ తేదీన తుది శ్వాస వదలడం జరిగినది. దళిత గిరిజనులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుడికన్ను అయితే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎడమ కన్ను. రాబోయే రోజుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను, ఆశయాలను జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రిఆదాము, దినాకర్ ఏవో అనూక్ ఆనందు బాలరాజ్ మద్దిలేటి కుమార్ అనిల్ నవీన్ ఆదాము బాబు కర్ణ అనిల్ తదితరులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆర్కె హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూలై 06ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లి క్రాస్ నుండి 2.5 కిలోమీటర్లు దూరములో ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రతి నెల క్రమం తప్పకుండా నెలలో మూడు రోజులు గత మూడు సంవత్సరాలుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు మూడు పూటలా చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి చేతుల మీదుగా అన్నదానం జరిపిస్తున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం నకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు అలాగే వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు దాదాపు ప్రతి నెల 1,20,000 శాశ్వత నిత్య అన్న దానం కొరకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది సొంత పొలాలలో వచ్చిన నిధులు పొలాలను వ్యవసాయమునకు ఇతరులకు కుదవ ఉంచిన మొత్తం సైతం ఖర్చు చేస్తున్న చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు ఎవరైనా శుభకార్యములు మరి ఏ ఇతర కార్యములైన ఆశ్రమం నందు జరిపించదలచినచో కింది ఫోను నెంబర్లను ఒక వారం రోజులు ముందుగా సంప్రదించవలెను 9703105755, 9014184279, 944 08 83 354 8501005384



## రంపచోడవరం యం. యల్. ఏ శిరీష దేవి ని మర్యాద పూర్వకంగా కలిసిన విలీన మండలలా నాయకులు

జన సముద్రం న్యూస్ చింతూరు 06 జులై 24:-రంపచోడవరం చింతూరు డివిజన్ విలీన నాలుగు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ దంపతులను మర్యాద పూర్వకంగా వారి క్యాంపు ఆఫీసులో కలిసి వారికి సన్మానం చేసారు ప్రధానంగా రాబోయే రోజుల్లో వరద తీవ్రతను అంచనా వేసి ముందస్తు ఏర్పాట్లు చేసేవిధంగా ముంపు మండలలా ప్రజలకు మూడు నెలలకు సరిపడా నిత్య అవసర సరుకులు ముందుగా ఏర్పాటు చేసి గ్రామాలను పునరావాస కేంద్రాలకు తరలించి త్రాగు నీరు వైద్యం ప్రజకు అందె విధంగా చర్యలు చేపట్టి ప్రభుత్వ సంబందిత అధికారులను నియమించాలి డియస్సి నిరుద్యోగ అభ్యర్థులకు ఎటపాక వైటీసీ నందు టెట్ కం డియస్సి శిక్షణకు ఏర్పాట్లు చేయాలనీ పలు అభివృద్ధి పనులు గురించి ఎమ్మెల్యే కి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సోడే మధు సుధన్ రావు వరరామచంద్రపురం మాజీ మండల అధ్యక్షులు గొంది చంద్రయ్య చింతూరు మండల సీనియర్ నాయకులు తుర్రం తమ్మయ్య పలువురు పాల్గొన్నారు



## జర్నలిస్టుల సమస్యలు ఏవైనా సరే తను దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కే వెట్రి సెల్వి తెలిపారు

జన సముద్రం న్యూస్ ఏలూరు. టౌన్ రిపోర్టర్. జూలై.6 ఏలూరు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కలెక్టరేట్ర సెల్వినీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి ఏలూరు జిల్లాకు సేవలందించేందుకు వచ్చినందుకు కలెక్టర్కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ తో మాట్లాడారు. జర్నలిస్టుల పిల్లలు 2024 25 విద్య సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లల పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో కూడా వివరాలు అడిగి తెలుసుకుని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే జర్నలిస్ట్ సమస్యలు ఏమైనా సరే ఇతను దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కూడా ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులతో పటు అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న దాతలు



ఏలూరు జిల్లా ,పోలవరం మండలం జన సముద్రం న్యూస్ జూలై 6(ప్రతినిధి). పోలవరంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇం టర్మీడియట్ ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సజిని ఆధ్వర్యంలో శనివారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రతియేటా నగదు ప్రోత్సాహకాలు అందించే దాతలు తరపట్ల వెంకటేశ్వరరావు, ఉమావల్లి దంపతుల చేతుల మీదుగా నగదు అందజేశారు. ఇంటర్ లో ప్రథమ శ్రేణి విద్యార్థులు పిఇ మానస, ఎ నిర్మల కుమారి లకు 8 వేలు, ద్వితీయ శ్రేణి విద్యార్థిని జి పావనికి 6 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకాలు అం దించారు. పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో పోతుల అనూష కి 12 వేలు, ద్వితీయ శ్రేణి కె రేవతి 8 వేలు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో 1965-1975 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రక్కి రవి, కర్రి తిరుపతిరావు, చెక్కా శ్రీరామ్మూర్తి, కోటంరాజు రాంబాబు, చిలకా రాంబాబు, నాళం గాంధీ, సోమరౌతు వెంకటేశ్వరరావు, నోరి సోమయాజులు, సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన జాప్ యూనియన్ జిల్లా నాయకులు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాజా నరేష్ కుమార్ యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం సునీల్ కుమార్ అధ్వర్యంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి. సుధాకర్ మిగిలిన నాయకులు కలిసి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులో తమ పిల్లలను చదివించుకోవడానికి అనేక వ్యయ ప్రయాసలు పడుతున్నారని. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు భరోసాగా వారి పిల్లలు చదువుతున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు 60 శాతం రాయితీ కల్పించాలి. గత ప్రభుత్వ వైఖరి వల్ల అనేక మంది జర్నలిస్టులు తమ అక్రిడేషన్ హక్కు కోల్పోయారు. జిల్లాలో దాదాపు 70 శాతం మంది అర్హత కలిగిన జర్నలిస్టులు అక్రెడిటేషన్ గత ప్రభుత్వం వైఖరి, నిరంకుశ విధానం వల్ల కోల్పోయారు. అటువంటి జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకొని అక్రిడేషన్ ప్రామాణికం కాకుండా, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలు చదువుతున్న స్కూల్లో 60 శాతం రాయితీ కల్పించేలా, ప్రతి స్కూల్ కి జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా సర్కులర్ జారీ చేయవలసిందిగా కోరాము.అలాగే గత ప్రభుత్వం చేపట్టిన జర్నలిస్టు హౌసింగ్ కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు జర్నలిస్టులకు లబ్ధిచేకూర్చలేదు , జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను ఆపేల చర్యలు తీసుకోవాలని కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దృష్టికి తీసుకెళ్లడం జరిగింది జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాప్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 8 నుంచి ఉచిత ఇసుక విధానం..అమలుకావాలి

జన సముద్రంలో ఏలూరు జిల్లా టౌన్. రిపోర్టర్ జులై 6 జిల్లా కలెక్టర్లను ఆదేశించినలి సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా నుంచి వర్చువల్ గా హాజరైన జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఏలూరు, జూలై 06 : రాష్ట్రంలో ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానం అమలుకావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఉచిత ఇసుక సరఫరా విధానంపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎస్పీ డి .మేరీ ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూలై 8 నుంచి ఉచిత ఇసుక సరఫరా విధానం ప్రారంభం కావాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఏర్పాటు చేసి, ధరలను నిర్ణయించాలన్నారు. ఆన్ లైన్ ద్వారానే వినియోగదారుడు చెల్లింపులు చేయాలని, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలను బట్టి సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇసుక రీచులతో పాటు కొత్త ఇసుక రీచులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇసుక రవాణాకు అవసరమైన ఇంటర్నల్, కన్స్యూమర్ పెర్మిట్ ల విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ శనివారం సాయంత్రానికి జిల్లాస్థాయి ఇసుక కమిటీ ఏర్పాటుకావాలని, ఇసుక ధరలను నిర్ణయించి ప్రజలకు




అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అధికారులు, సిబ్బందులను విధులకు కేటాయించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పి సూర్య చంద్రరావు , ఉప రవాణా కమిషనర్ ఎస్. శాంతి కుమారి, డిపిఓ శ్రీనివాస్ విశ్వనాథ్, మైనింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బడేటి నగర్ నీటి నిల్వ ప్రాంతంలో. ఆయిల్ బాల్స్ విసురుతున్న. నగర్ కమిషనర్ మరియు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 6ఏలూరు నగరంలో విరివిగా దోమల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు తద్వారా అంటువ్యాధులను నివారించుకోవచ్చని ఏలూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్ వెంకటకృష్ణ తెలియజేశారు స్థానిక ఏలూరు యాదవ నగర్-2 సచివాలయ పరిధిలో బడేటి నగర్ ప్రాంతంలో నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్, మురుగు కాలవలో ఎబెట్ ద్రావణం పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ చోదిమెళ్ళ, రాజరాజేశ్వరి నగర్,సపోటాతోట,యాదవ్ నగర్,బడేటి నగర్, మొదలగు ప్రాంతాలలో దోమలు, దోమ లార్వాలను నిర్మూల నిమిత్తం ఆయిల్ బాల్స్ విడుదల చేశారు అనంతం ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉందని ముఖ్యంగా డయేరియా మలేరియా, డెంగు టైఫాయిడ్ మొదలగు వైరల్ జ్వరాలు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా వాంతులు విరోచనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచుకోవాలని మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని, కాచి చల్లార్చి నీటిని తాగాలని ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు డయేరియా వ్యాధి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అతిసార వ్యాధి నివారణలో ద్రావణాన్ని తీసుకోవాలని సూచించారు "స్టాప్ డయేరియా "పట్ల వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని సూచించారు మున్సిపల్ హెల్త్ ఆఫీస్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశముందని దోమల ద్వారా ప్రాణాంతక వ్యాధులు డెంగ్యూ,మలేరియా ఇతర జ్వరలు సంక్రమించే



అవకాశం ఉందని ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఫ్రైడే డ్రై డే ఆచరించాలని సూచించారు అనంతరం బడేటి నగర్ మట్టల కోనేరు ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ విసిరి, ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్టాప్ డయేరియా" పై" డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ" కార్యక్రమాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవింద రావు, మలేరియా సూపర్వైజర్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంజయ్, వినోద్, హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు,దుర్గారావు, ఆరోగ్య కార్యకర్త విజయశ్యామల ఆశా కార్యకర్త రాజేశ్వరి,ప్రమీల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మా పేదల పెన్నిధికి పుట్టినరోజు శుభాకాంక్షలు... అంటున్న బడుగు బలహీన వర్గాలు

**ఏ వ్యక్తి నైనా పేరు పెట్టి పిలవడంలో "బిసిఆర్" ఒక్కడికే సాధ్యం**

**కనివిని ఎరగని రీతిలో... "బత్యాల చంగల్ రాయుడు (B.C.R) జన్మదిన వేడుకలు జరుపుకున్న నియోజకవర్గ ప్రజలు.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 6 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణంలో జరిగిన బత్యాల చెంగల్ రాయులు రాయలసీమ రత్నం, కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి... 69వ పుట్టినరోజు ఘనంగా జరిగినది... ఈ కార్యక్రమానికి వేల మంది జనాలతో పాత బజారు. బలిజ వీధి. కిక్కిరించిఫోవడం.. ఇసుకేస్తే రాళ్లనంతా జనం. కుల మత బేధ విచక్షణ లేకుండా బిసిఆర్ జిందాబాద్ అంటూ టపాకాయలు పేలుస్తూ రెండు వీధులు పట్టనంత జనం వేల సంఖ్యలో వాహనాలు రావడం విశేషం.. ఈ కార్యక్రమాన్ని బత్యాల భవనంలో నిర్వహించడం జరిగినది. వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ పెద్దాయనకి పూలమాలవేయడం, సాలవాలతో సత్కరించడం బొకే లివడం.. తన ఇంటిలో మనిషిలాగా గంటల తరబడి వేచి ఉండి ఆ పెద్దాయన కలిసి వెళ్లడం జరిగినది. అంతేకాక ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు వాళ్లు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. దాదాపుగా వంద మందికి పైగా రక్తం ఇవ్వడం జరిగినది అంతేకాక మద్రాస్ వాళ్లతో ఐ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరిగినది. చాలామంది కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగినది. తరువాత వచ్చిన ప్రతి ఒక్కరూ రైల్వే కోడూరు ని ఎస్సీలు, ఎస్టీల కు మారుమూల ప్రాంతాలకి వందల కోట్లు ఖర్చుపెట్టి ప్రతి గ్రామానికి నియోజకవర్గంలో తారు రోడ్లు వేయడం ఒక్క చంగల్ రాయుడు గారికి దక్కుతుందని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలవడంలో ఆ మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి గారికి.. ఆ తరువాత ఈ బత్యాల చంగల్ రాయుడు గారు.. పేరు పెట్టి పిలిచే




తత్వం ఉన్న వ్యక్తులు అని అక్కడికి వచ్చినవారు చిరునవ్వుతో నవ్వుతూ ఆనందభాష్పాలతో చెప్పసాగారు. ఇంతమంది ప్రజలు ఆ పెద్దాయన పుట్టినరోజుకు వచ్చారంటే ఈ పెద్దాయన చేస్తున్న సహాయం. ఇస్తున్న సలహాలు, ఏ సమయంలో ఫోన్ చేసిన వెంటనే ఫోన్ ఎత్తి సమాధానం చెప్పడం పదిమందికి సహాయ పడటం ఈయన "కృతజ్ఞతా భావం" అందుకనే వేల సంఖ్యలో జనాలు రావడం జరిగింది అంటూ.. అక్కడకు వచ్చినటువంటి అభిమానులు రాజకీయ నాయకులు. మరియు రాజకీయ విశ్లేషకులు చెప్పుకొచ్చారు..



## కోరికల దినం కరపత్రం విడుదల - సిటు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్. పాచిపెంట శాఖ.

జనసముద్రం న్యూస్.పాచిపెంట మండలం. తేదీ : 6 జూలై 2024.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో జూలై 10న కోర్కెల దినం సందర్భంగా ర్యాలీ అనంతరం సభ జరుగుతుందని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,సి.ఐ.టి.యు పాచిపెంట ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే.పార్వతీదేవి అన్నారు. యూనియన్ నాయకులు ఎన్. బంగారమ్మ,సెక్టార్ లీడర్స్ రమాదేవి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు కార్యదర్శి కే. పార్వతీదేవి మాట్లాడుతూ జూలై 10న కోర్కెలు దినం సందర్భంగా అంగనవాడి ఉద్యోగులు చేస్తున్నటువంటి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం విడుదల చేసిన జీ.వోలను అమలు చేసి కనీస వేతనాలు అందించాలని మినీ వర్కర్స్ ను మెయిన్ టీచరుగా గుర్తించాలని ఐ.సి.డి.ఎస్ ను బలోపేతానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని రాజకీయ వేధింపులు లేకుండా చూడాలని జనన మరణాల నుండి ఎన్నో సేవలు అందించి ప్రభుత్వ పథకాలు అమల్లో బాగంగా పిల్లలకి పౌష్టికాహారం అందించడంలో తల్లిలాగా పిల్లల్ని ఆదరించిన అంగన్వాడీలు చేస్తున్న పనులను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.జూలై 10న పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ ఆవరణ నుండి జరిగిన ర్యాలీ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు చింత పోలిరాజు, కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.



## పోలేపల్లిలో భార్యని హత్య చేసిన భర్త

జనసముద్రంన్యూస్, జూలై 5, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున భార్యను భర్త హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కారంపూడి సిఐ ఏ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం పోలేపల్లి గ్రామానికి చెందిన షేక్ సిలార్ బి(40)ని భర్త షేక్ ఖాదర్ వలీ గత కొంతకాలంగా అనుమానిస్తూ వారి ఇరువురి మధ్య అప్పుడప్పుడు గొడవలు జరిగేవని, శనివారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న తన భార్యని మంచం కర్రతో భర్త ఖాదర్ వలి తలపై బలంగా కొట్టాడు. దీంతో భార్య అక్కడికక్కడే మృతి చెందటం జరిగింది. ఉదయం కుటుంబ సభ్యుల సమాచారం మేరకు గురజాల డిఎస్పి శ్రీనివాస్ ,కారంపూడి ఎస్ఐ అమీర్ లు సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతురాలు తల్లి నాగూర్ వి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి పై వివరాలు తెలిపారు. అనంతరం ఆత్మకూరు సమీపంలోని మిర్చి యార్డ్ ప్రాంతంలో ఖాదర్ వలీ అనుమానంగా బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకొన్నారు. కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు .మృతురాలు కు ఇద్దరు కుమార్తెలు , ఓ కుమారుడు ఉన్నట్లు సీఐ తెలిపారు.

## ఇకపై ఏడాదికి రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహణ.

**- చిగురిస్తున్న నిరుద్యోగ డీఎడ్/బి.ఎడ్ అభ్యర్థుల ఆశలు.**






జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,6 జూలై

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ (TET) నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఇకపై ఏడాదికి రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది.

జూన్, డిసెంబర్ నెలల్లో టెట్ పరీక్ష నిర్వహించాలని ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక అభ్యర్థి ఎన్ని సార్లైనా అయినా టెట్ పరీక్ష రాసుకోవచ్చు అని జీవోలో పేర్కొంది.

డీఎస్సీ లో టెట్ మార్కులకు వెయిటేజీ ఉంటుంది.

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 22 వేల టీచర్ పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని అధికారులు లెక్క తేల్చారు.

ప్రస్తుతం సుమారు 11వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ వెలువరించిన విషయం తెలిసిందే.

నిరుద్యోగ డీఎడ్/బి.ఎడ్ అభ్యర్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

## బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి

**-మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పొట్ట నవీన్ కుమార్**



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 6
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:–కేంద్ర మాజీ కార్మిక శాఖ మంత్రి వర్యులు శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా బీబీనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పొట్ట నవీన్ కుమార్ మాట్లాడుతూ దళిత మహోన్నత నేత దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేవని బహుజనుల దళిత అణగారిన కుటుంబాల కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని ఆయన ఆశయాలనుసాధించాలనినేటి యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేశ్వర్లు,పొట్ట మహేష్, పాశం బాలయ్య ,పొట్ట బాబు,పొట్ట రాజు,పొట్ట శివ,పొట్ట నాని తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు బదిలీ అయిన చోటనే విద్యార్థుల చేరిక






జన్నారం మండల విలేకరి,
జనసముద్రం న్యూస్, జూలై 6

జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామంలో ఒక ప్రధానోపాధ్యాయుడు బదిలీ అయిన పాఠశాలకే విద్యార్థులు తరలివచ్చి అడ్మిషన్లు పొందారు. పోన్కల్ గ్రామ పాఠశాల హెచ్ఎం గా పనిచేసిన జాజాల శ్రీనివాస్ అదే మండలంలోని అక్కపెల్లి గూడా పాఠశాలకు బదిలీ అయ్యారు. అయితే పోన్కల్ పాఠశాలలో ఆయన విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆటలు, పాటలు నేర్పారు. దీంతో తమకు మంచి విద్యాబుద్ధులు నేర్పిన జాజాల శ్రీనివాస్ బదిలీ అయిన అక్కపెల్లి గూడా పాఠశాలకు సుమారు వందకు మందికి పైగా విద్యార్థులు తరలివచ్చి అడ్మిషన్లు పొందారు. జార్జాల శ్రీనివాస్ తమకు మంచి విద్యతో పాటు ఆటలు పాటలతో విద్య నేర్పుతారని విద్యార్థులు తెలిపారు. ఈ సంఘటన జన్నారం మండలంలో వైరల్ గా మారింది.

## బడ్జెట్ కేటాయించాలని కోరిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 06:

నూతనముగా నియమితులైన జిహెచ్ఎంసి కమీషనర్ అమరపాలి ని మర్యాదపూర్వకముగా కలిసి వినాయక నగర్ డివిజన్ పరిధిలో ని సంబంధించిన కాకతీయనగర్ ప్రధాన రహదారి మరియు శివానగర్లో మిగిలిపోయిన బాక్స్డ్రైయానేజీ పనులకు వెంటనే బడ్జెట్ కేటాయించాలని కోరిన వినాయకనగర్ డివిజన్ కార్పోరేటర్ క్యానం రాజ్యలక్ష్మి. అలాగే ఒక సారి వినయకనగర్ దివిజన్ లో పరియటించాలని కొరడం జరిగింది. జిహెచ్ఎంసి కమీషనర్ అనుకూలంగా స్పందినారు.




## శ్యాం ప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడుద్దాం





జన్నారం మండల విలేకరి,
జన సముద్రం న్యూస్, జులై 6

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడుద్దామని బిజెపి జన్నారం మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం జన్నారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, బీజేవైఎం జన్నారం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో త్రిబుల్ ఐటీ బాసర విద్యార్థినికి ఆర్థిక సహాయం

- విద్యార్థినిఅభినందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ
- ఉన్నత శిఖరాల వైపు బాలికలు
- ఒకే కుటుంబంలో ముగ్గురు అక్క చెల్లెలు బాసర ఐటిఐ త్రిబుల్ ఐటీ కి ఎన్నిక
- అభినందిస్తూ ఆర్థిక సహాయం అందించిన లయన్స్ క్లబ్ దేవరకొండ
- బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి
- అభినందిస్తున్న పట్టణ ప్రజలు



జనసముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :6 దేవరకొండ పట్టణం చెందిన గంజి శ్రీనివాస్ విజయలక్ష్మిలా కుమార్తె పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసింది. ఇటీవల విడుదలైన బాసర త్రిబుల్ ఐటీ ఫలితాలలో గంజి హర్షిని కి సీటు రావడంతో దేవరకొండ పట్టణంలోనిలైన్స్క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో అధ్యక్షులువస్కులసత్యనారాయణవిద్యార్థినిఅభినందించి ఆర్థిక సహాయం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కచెల్లెళ్లకు త్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించడం అభినందనీయం అని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో బాలికలు అనుకున్న లక్ష్యాలను చేరాలని తెలిపారు.

దేవరకొండ పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థులలో మంచి ఉద్యోగంలో స్థిరపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ,ట్రెజరర్ చిలుకూరి నిరంజన్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, లయన్స్,గాజుల రాజేష్, డాక్టర్ పిజే శ్యామ్ సన్, డిసి పగిడిమర్రి శ్రీనయ్య, వనం శ్రీనివాసులు, లకుమారపు మల్లయ్య, తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## వాన కాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి

**- నల్లగొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామవత్ రవీంద్ర కుమార్**

జనసముద్రం, జులై :6
దేవరకొండ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీకి పోవడానికి సమయం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు...

వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి

వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి.

–ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ గారే సీఎం అవుతారు, కే సి ఆర్ ఒక్కరే తెలంగాణ కు శ్రీరామ రక్ష.



నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.శనివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ... ..వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి అని ఆయన తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి అని కోరారు.షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన, నిర్బంధాలు, అరెస్ట్ లతో అరాచక పాలన చేస్తుండు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.విద్యుత్ ఉత్పత్తి పెరిగిన, 24 గంటల కరంట్ అందించలేని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.రైతుబంధు లేదు, బోనస్ లేదు, 15వేలు రైతు భరోసా లేదు అని అన్నారు. రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ గారే సీఎం అవుతారు, కే సి ఆర్ గారే తెలంగాణ కు శ్రీరామ రక్ష అని ఆయన తెలిపారు.

## నాబార్డ్ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**- ఆరెందలో వాతావరణ నిర్ధారణ పథకాన్ని సందర్శించిన శాశ్వతి శుభ దర్శిని పనీ...**
**- నాబార్డ్ సేవలు అద్భుతమన్న రైతులు..**

జనసముద్రం న్యూస్, జూన్ 6,

మంథని:నాబార్డ్ అందిస్తున్న సేవలను,జన వికాస గ్రామీణాభివృద్ధిసంస్థ సహకారంతో సద్వినియోగం చేసుకోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాబార్డ్ హైదరాబాద్ రీజినల్ అధికారి శాశ్వతి శుభ దర్శిని పనీ పిలుపునిచ్చారు.

పెద్దపెల్లి జిల్లాలోని మంథని మండలంలోని ఆరంద గ్రామంలో నాబార్డ్ ద్వారా జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వాతావరణ నిర్ధారణ పథకం పనుల తీరును నాబార్డ్ హైదరాబాద్ రీజనల్ అధికారి శాశ్వతి శుభదర్శిణి పెనీ,నాబార్డ్ కరీంనగర్ క్లస్టర్ ఆఫీస్ ఇంచార్జ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్ లు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా మొదట వి డబ్ల్యూ సి కమిటీ సభ్యులతో వాతావరణ నిర్ధారణ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.ఫీల్డ్ లో ఫారం ఫండ్స్,గ్రీన్ మెన్యూన్ కల్టివేషన్,వేసవి దిక్కులు తరువాత చెరువు మట్టి పోసుకొనుట,జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్ వీటితోపాటు సమీకృత వ్యవసాయ పద్ధతులు వాటి విధానాలు డ్రిప్పులు, స్ప్రింక్లర్స్ వీటితోపాటు జీవన ఎరువులు జీవన ఎరువులు జీవ నియంత్రణ ఎరువులు,ఫిషరీస్ హైడ్రోపోనిక్ వాటిని కూడా ప్రాజెక్టులో భాగంగా అందజేశారు.అరెంద గ్రామంలో రైతు దుర్గేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా తాము పందిరి కూరగాయలసాగు20గుంటల్లో చేస్తున్నామని, తమకు అన్ని ఖర్చులు పోను ప్రతి నెల 20వేల వరకు ఆదాయం వస్తుందని అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమం వచ్చిన నాబార్డ్ వారికి,అమలు చేస్తున్న జనవికాస వారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి డబ్ల్యూ సి కమిటీ చైర్మన్,సభ్యులు వీరితో పాటు జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జన వికాస కోఆర్డినేటర్ రాజు,అగ్రికల్చర్ కోఆర్డినేటర్ టి శ్రావ్య,సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు సౌకర్యం లేని భూదేవి నగర్ రైల్వే స్టేషన్

మల్కాజ్గిరి జనసముద్రంన్యూస్
అల్వాల్ సర్కిల్ జూలై 6:


కొత్తగా ఏర్పడిన భూదేవి నగర్ రైల్వే స్టేషన్ కు వేంకటపురం, చిత్తరయ్య కాలనీ, దినకర్ నగర్, కోత్తబస్తి, ఇందిర నగర్, లోతుకుంట, భూదేవినగర్, రాజీవ్ నగర్, శివనగర్, టేలికా మ్ నగర్, సుభాష్ నగర్ , అనేక కాలనీల, వాసులకు అందుబాటు లో ఉన్న భూదేవి నగర్ రైల్వే స్టేషనుకు వెల్లడానికి దారులు లేవు. ఉత్తరం సైడ్ నుండి వెంకటాపురం చిత్తారయ్య నగర్ కాలనీ లో నుంచి కాలనీ రోడ్డు ఉంది, దక్షిణం సైడు భూదేవి నగర్ ఉంది అటుపక్క అసలు రైల్వే గేట్ లేదు రాజీవ్ నగర్, టెలికం కాలనీ, ఇందిరానగర్, సుభాష్ నగర్ తదితర కాలనీవాసులు రైల్వే స్టేషన్ కు రావాలంటే బ్రిడ్జి కిందికి వెల్లి వెంకటాపురం నుంచి చిత్తరయ్య కాలనీ నుంచి స్టేషన్లోకి రావాలి దాదాపు ఒక కిలోమీటర్ తిరిగి రావాల్సి ఉంది ఈ కాలనీవాసులు స్టేషన్ లోకి రావాలంటే రైల్వే అదికారులు దారులు చూ పించాలి. రైల్వే స్టేషన్ లో ఒకపక్క ప్లాట్ ఫారం లో అన్ని పిచ్చి మొక్కలు పేరిగాయి. భూదేవి నగర్ సైడు రైల్వే ప్రహరీ గోడ అనుకొని దాదాపుగా ఒక కిలోమీటర్ పొడుగు గుడిసెలు ఉన్నాయి వీరికి అల్వాల్ మున్సిపాలిటీ వారు వేసిన పబ్లిక్ టా యిలేట్స్ ఉన్న రైల్వే కట్ట పైన, స్టేషన్ చుటుప్రక్కల బహిర్ భూమికి వెళ్ళుతారు, ఇవ్వన్నీ దాటు కుంటు గుడిసెల పక్క సందులలో నుండి రైల్వే స్టేషన్ కు రావాలంటే ఎంతో ఇబ్బంది అవుతుంది. స్టేషన్ కు దారులు వేయాలని, అక్కడ ఉన్న పిచ్చి చెట్లను కోటి వేయాలని గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ (ఏ – బ్లాక్) డిమాండ్ చేస్తున్నా యి. రైల్వే అధికారులు సమస్యలపై స్పందించకుంటే పెద్దఎత్తున ప్రజలను కదిలించి ఆదోళనాలు, దర్నాలు, చేస్తామని అణగారిన ప్రజా హక్కుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి, సి. యల్. యాదగిరి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి అద్యక్షులు, గద్దర్ అభిమా నుల సంఘం. శివ శంకర్ సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

జనసముద్రం// ప్రతినిధి// మునగాల//జూలై 06

బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామానికి చెందిన వెంకట శివ శేషబాబు అతని కుమారుడు వెంకటకృష్ణ మరియు అతని అన్న కుమారుడు అగు పవన్ కుమార్ హైదరాబాదు నుండి స్కూటీపై నిన్న అనగా తేదీ 5 7 2024 తన స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో మాధవరం గ్రామంలో గుర్తుతెలియని వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా ఢీకొట్టగా మృతుడు పవన్ కుమార్ తలకు మరి కుడి కాలుకు బలమైన రక్త గాయాలయి రాత్రి 8 గంటలకు చనిపోగా గాయాబడిన వెంకట శివ శేషబాబు అతని కుమారుడు వెంకటకృష్ణ లను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 9 గంటలకు వెంకటకృష్ణ చనిపోయినాడు మృతుడగు పవన్ కుమార్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి ఏఎస్ఐ తెలిపినారు



## ఆర్పిఆర్పి పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ధర్నా

- అపరిశుభ్రంగా పాఠశాల పరిసరాలు,గదులు.
- విద్యార్థులను కరిచిన ఎలుకలు.
- అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్న విద్యార్థులు.
- విద్యార్థులకు కొరవడిన భద్రత.
- ప్రిన్సిపాల్,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ డిమాండ్




జనసముద్రం జూలై 06:డిండి:-
విద్యార్థుల సమస్యలు పట్టించుకోని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట శనివారం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను,విద్యార్థులు ఉంటున్న గదులను అపరిశుభ్రంగా ఉంచడం వలన గత వారం 10 రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులను ఎలుకలు కరవడం జరిగిందని తెలియజేశారు.పాఠశాలలో పరిసరాల అపరిశుభ్రత వలన విద్యార్థులు నిత్యం అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కూడా భద్రత కొరబడిందని గత వారం రోజుల నుంచి ఉడికి ఉడకని ముద్దలాంటి అన్నం పెడుతున్నారని అన్నం తినలేక విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. విద్యార్థులుఅనారోగ్యానికి గురవుతూన్నారని వీటిపై ప్రిన్సిపాల్ ని వివరణ అడగగా నిర్లక్ష్యంగా పొంతన లేని సమాధానాలు చెప్తావున్నారని
ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలనే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఘటనపై ఆందోళన చెందుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సూరిగి వినయ్,డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు నూతనగంటిహనుమంతు,బి.వెంకటేష్,బిఅరవింద్, శశి, అరుణ్, జగదీష్, మహేష్, శశాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

## రేండ్ల గూడాఅల్లంవారి కుంటాను కాపాడాండి

**- జన్నారం తహసిల్దార్ కార్యాలయం ముందు రేండ్లగూడ గ్రామస్తుల నిరసన**




ఖానాపూర్ నియోజకవర్గ
(జనసముద్రం న్యూస్ ) జూలై 6
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులో అల్లం వారి ఉంటాను కాపాడాలని ఆ గ్రామ ప్రజలు జన్నారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అల్లం వారి కుంట కబ్జాకు గురైందని అధికారులకు రేండ్లగూడ గ్రామ ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం జరుగుతలేదని శనివారం జన్నారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దాసరి తిరుపతి మాట్లాడుతూ రేండ్లగూడ గ్రామంలోని అల్లం వారి కుంటాకు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించాలన్నారు. కబ్జాకు గురైన అల్లం వారి కుంట కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని బయటికి తీసి హద్దులు నిర్ణయించాలని అధికారులను కోరారు. అల్లం వారి కుంటాను కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్ట ప్రకారం అధికారులు తగ్గిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెండ్లగూడ గ్రామానికి చెందిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి మొత్తం అవినీతిమయం

### గాడి తప్పిన పాలన:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 06:
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జిహెచ్ఎంసి మొత్తం అవినీతిమయమయ్యిందని, పాలన మొత్తం గాడి తప్పిందని, మల్కాజ్గిరి లో లంచాలకు అలవాటు పడ్డ జిహెచ్ఎంసి అధికారులు, విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు, అభివృద్ధి పనులు అవినీతి జరుగుతున్న పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు. . వాటిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోని విజిలెన్స్ అధికారులు. ప్రజాపాలన అని చెప్పే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని. మల్కాజ్గిరి లో వచ్చే వర్షాకాలంలో వరద ముప్పు ప్రాంతాలపై ఇప్పటివరకు ఎటువంటి ఆలోచన చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గెలవలేదని, మొత్తం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గెలవడంతో గ్రేటర్ ప్రజలపై కక్షకట్టుకుందని, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ నాయకులను ఉసిగొలుతుందని. . గ్రేటర్ కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీకి కావాల్సిన మెజారిటీ సంఖ్య లేకున్నా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మేయర్, డిప్యూటీ మేయర్లను రాజ్యాంగ విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సంస్కృతికి తెరలేపింది. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి అభివృద్ధిపై దృష్టి సాధించాలని లేకుంటే రాబోయే రోజుల్లో గ్రేటర్ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రతి వేదికపై కాంగ్రెస్ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

## డీఎస్సీని వాయిదా వేయాలి



జన్నారం మండల విలేఖరి,
జనసముద్రం న్యూస్, జూలై 6
మూడు నెలల పాటు ప్రభుత్వం డిఎస్సినీ వాయిదా వేయాలని డీఎస్సీ అభ్యర్థులు కోరారు. శనివారం సాయంత్రం వారు జన్నారం పట్టణంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తాము స్థానిక ఎమ్మెల్యే కు ఫోన్ చేశామని తెలిపారు. నిరుద్యోగులు డిఎస్సిని ప్రిపేర్ అయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని, దానికి అనుగుణంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో డీఎస్సీ ని నిర్వహించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో డిఎస్సీ అభ్యర్థులు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కంటి ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్.ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,జూలై.06,
భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ కుమారుడైన షేక్ యాకుబ్ పాషా (4)గత కొద్ది కాలం నుండి కంటి జబ్బు తో బాధపడుతు హైదరాబాద్ లొ ఓ ప్రైవేట్ ఆసుపత్రి లొ కంటి ఆపరేషన్ చికిత్స కోసం చేరారు.
ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సమాజ సేవకులు,డాక్టర్ ర్యా కల శ్రీనివాస్ తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు.ఆపరేషన్ విజయవంతం కాగానే బాలుడు తండ్రి శరీప్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే నాయకుడు, ఆపద్బాంధవుడు,నిస్వార్థపరులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అని తెలిపారు.


## పేద కుటుంబానికి పెద్ద కష్టం

**- ఇప్పటికే రెండు లక్షల ఖర్చు**
**- చికిత్స కోసం మరో ఐదు లక్షలు అవసరం**
**- ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రుల ఎదురు చూపులు**



జనసముద్రం //ప్రతినిధి// మునగాల//జూలై 6
పేద కుటుంబానికి పెద్ద కష్టమే వచ్చింది. ఎంతో హుషారుగా అందరితో కలివిడిగా ఉంటూ, తన పని తాను చేసుకుంటున్న కొడుకుకి అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదనకు అంతులేకుండా పోయింది. వైద్యం చేయించి తన కొడుకును కాపాడుకోవడం శక్తికి మించిన భారం కావడంతో ఆపన్నహస్తం కోసం ఆ కుటుంబం దీనంగా ఎదురు చూస్తున్నది. వివరాలలోకి వెళితే.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మాదాసు నాగయ్య - భాగ్యమ్మ లకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు దిలీప్ కుమార్ తన విద్యాభ్యాసం డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. ఐతే తన కుటుంబానికి ఆసరాగా ఉండడం కోసం రోజువారి కూలీగా పెయింటింగ్ పనికి వెళ్తున్నాడు. తండ్రి టైలర్, తల్లి వి.బి.కె గా పనిచేస్తుంది. అయితే గత వారం రోజుల కిందట జ్వరం రావడంతో తన గ్రామానికి దగ్గరలో ఉన్న కోదాడ పట్టణంలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ అవ్వగా, తనకు కామెర్లు ముదిరి కిడ్నీలు ఇన్ఫెక్షన్ అవ్వడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కోదాడ నుండి ఖమ్మం పట్టణంలోని ఎపెక్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ టెస్టులు చేసి చూడగా పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చారు. ఐతే దిలీప్ కుమార్ రెండు కిడ్నీలు చెడిపోయి కాళ్ళు చచ్చుబడి పోవడంతో ఖరీదైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు.
హ్యూమన్ నార్మల్ ఇమ్యూనోగ్లోబిలిన్ ఇమ్యూనోరెల్ అనే ఇంజెక్షన్ లు ఐదు రోజుల్లో మొత్తం 12 డోసులు ఇవ్వాలని, ఒక్కొక్క ఇంజెక్షన్ డోసు ఖరీదు 19వేల రూపాయలు అవుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే రెండున్నర లక్షల రూపాయల ఖర్చు అయిందని, ఇంకా 5 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చుల కోసం అవసరం కావడంతో దిలీప్ కుమార్ తల్లిదండ్రులు తన కుమారుడికి చికిత్స చేయించే స్థోమత లేక కన్నీరుమున్నీరవుతున్నారు.
తన కుమారుడి ప్రాణాలు కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఫోన్పేనెంబర్8186824023. బ్యాంక్ అకౌంట్ నెంబర్ 73141963945 ( ఎ.పి.జి.వి.బి., మునగాల బ్రాంచ్). ఐ.ఎఫ్.ఎస్.సి APGలు0006210


## జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ హనుమంతు



యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 6:-
జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే బాధ్యతలు స్వీకరించారు. జిల్లాప్రజాపరిషత్పాలకవర్గంపదవీకాలం పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసిన దృష్ట్యా ఆయన బాధ్యతలు చేపట్టారు.

## గ్రూప్-2 పరీక్ష వాయిదా వేసే దిశగా ప్రభుత్వం అడుగులు

**- అటు డీఎస్సీ పరీక్షలు.ఇటు గ్రూప్- 2 పరీక్షలు.**
**- డైలమాలలో నిరుద్యోగ అభ్యర్థులు.**



జనసముద్రం న్యూస్,6 జూలై
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలో జులై మాసంలో అటు డీఎస్సీ పరీక్షలు మరియు రానున్న ఆగస్టు మాసంలో గ్రూప్- 2 పరీక్షలు ఉన్నాయి.
ఒకే సమయంలో ఎలాంటి విరామం (గ్యాప్) లేకుండా వెను వెంటనే పరీక్షలు నిర్వహించడంపై నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.
దీంతో గ్రూప్- 2ను వాయిదా వేయాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానేడో రేపో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. కాగా ఈనెల జులై 18 నుండి ఆగస్టు 5 వరకు ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కేవలం రెండు రోజుల గ్యాప్ తో ఆగస్టు 7, 8 తేదీలలో గ్రూప్-2 పరీక్షలకు షెడ్యూలు వెలువడిన విషయం విధితమే. ఈ మేరకు నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నారు.
వాయిదా వేస్తేనే పరీక్షలకు రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా ఉంటుంది. ఈ వెసలు బాటు కల్పించాలని పెద్ద మొత్తంలో నిరుద్యోగ అభ్యర్థులు తమ తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.

## సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కటికెల శ్రీహరి



జనసముద్రం న్యూస్,జూలై 6 మహేశ్వరం ప్రతినిధి:
సమాజ్ వాది పార్టీ తెలంగాణ శాఖరాష్ట్ర కార్యదర్శిగా రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రానికి చెందిన కటికెల శ్రీహరి ముదిరాజ్ నియామకమయ్యారు. శనివారం సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తు నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితుడైన శ్రీహరి గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పదవుల్లో, కొన సాగారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శ్రీహరి మాట్లా డుతూ తనపై ఉన్న నమ్మకాతో పదవి ఇచ్చిన సింహాద్రీ కి కృత జ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## చింతపల్లి మండలం కేంద్రంలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



చింతపల్లి మండల కేంద్రంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి గిరి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలకు ఉత్తమ సేవలందించిన ప్రధానోపాధ్యాయులు కొండూరు ఆంజనేయులు, ఉపాధ్యాయినులు రేగట్టిలక్ష్మి , రాజేశ్వరి, అలివేలు, లక్ష్మీబాయి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి గిరిలకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, పూలమాలలు వేసిశాలువాలతోఘనంగా సన్మానించారు.
అదేవిధంగా నూతనంగా చింతపల్లి మండల ప్రాథమిక పాఠశాలకు ప్రస్తుతం బదిలీపై విచ్చేసిన ప్రధానోపాధ్యాయుడుబాలకృష్ణారెడ్డి,ఉపాధ్యాయుల ను కూడ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కందుకూరిగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఉత్తమ సేవలందించి, భవిష్యత్తులోనూ ఉన్నత శిఖరాలకు చేరుకుని, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాఠశాలకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రైసున్నిసా బేగం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీధర్,డిఆర్పి శేషు, ఓరుగంటి యాదయ్య,పుప్పాల వెంకటేష్, పసుపుల వెంకటేష్,యుటిఎఫ్ అధ్యక్షుడు హనుమంతు, పలు పాఠశాలలు ఉపాధ్యాయులు, అటెండర్ మల్లేష్, మండల విద్యాశాఖ సిబ్బంది షఫీ, సి ఆర్ పి సైదులు,మధు, మహేష్ గ్రామ పెద్దలు, మధ్యాహ్న భోజనం వర్కర్స్ తదితరులు కోరారు.

## పురోహితులకు ఘనంగా సన్మానించడం జరిగింది



తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ జూలై 06
మండలంలోని అమ్మాపురం లో జగద్గురు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ పురోహితులకు ఘనంగా సన్మానించడం జరిగింది. అమ్మపురం విశ్వబ్రాహ్మణ సంఘం తరపున విశ్వబ్రాహ్మణ పురోహితులకు సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా వేదాగమ జ్యోతిష నిపుణులు ప్రతిష్టాచార్యులుబ్రహ్మశ్రీపోత్కునూరికృష్ణమోహనాచార్యులు . బ్రహ్మశ్రీ పబ్బోజు ప్రవీణ్ శర్మ బ్రహ్మశ్రీ పబ్బోజు రామాచార్యులు. బ్రహ్మశ్రీ మామిలపెల్లి దేవేంద్ర చారి గుడి ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బ్రహ్మాచారి వేద పండితులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పబ్బోజు యాకంతచారి.మామిలపెల్లిరమేష్మోత్కూరిఆంజనేయులు. పోలోజు యాకంతా చారి రాగి అనోదరచారి పబ్బోజు భరత్. పబ్బోజు కమలాకర చారి. శుభాష్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram